ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 76 | సోమవారం 17-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..





## తాగుబోతోడు జాతిపితా?
## సీఎం రేవంత్‌రెడ్డి

- లక్ష కోట్లు దోచుకున్నోడు.. టీవీ, పేపర్లు పెట్టినోడు..
- ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?
- మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?
- తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్
- పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
- 15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్ల అసలు, మిత్తి కట్టాం
- కాంగ్రెస్ ప్రాజెక్టులపై దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి
- సభకు రానోనికి విపక్ష హెూదా.. 55 లక్షల జీతమెందుకు?
- స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఇక అప్పులు చేయం.. ఆదాయాన్ని పెంచి, రాష్ట్ర ప్రజలందరికీ పంచుతామని వెల్లడి

**వరంగల్, మార్చి 16:** తాగుబోతోడు జాతిపిత అయితడా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణను జలగల్లాగా పీడించుకొని, ప్రజల రక్తం తాగినోడెవ్వడూ తెలంగాణకు జాతిపిత కారని అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన సభలో ఆయన మాట్లాడారు. 'ఇక్కడున్న ప్రజలను అడుగుతున్నా.. ఎవడయ్యా జాతిపిత? తాగుబోతోడు జాతిపిత అయితడా?' అని మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు జాతిపిత అట. మిత్రులారా.. మన జాతిపిత గురించి మీకు తెలుసు కదా? జాతిపితకు మందు వాసన పడతదా? గుజరాత్‌లోనే మందు బంద్ పెట్టించిండు. జాతిపిత గాంధీజీ ఆశ్రమాల్లో ఉన్నారు. మరి ఈ జాతిపిత వాసన లేకుండా నిద్ర లేస్తడా? ఆయన చిన్నచిన్న దళితవాడల్లో గడిపితే.. ఈయన వందల ఎకరాల ఫాంహౌసలో ఉంటున్నడు. ఈయన జాతిపిత ఎట్లయితడని నేను అడుగుతున్నా. జాతిపిత అంటే ఎవరు? ఏ పదవి లేకున్నా.. ఈ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వం ధారపోసిన కొండా లక్ష్మణ్ బాపూజీనో.. ప్రొఫెసర్ జయశంకరో అవుతరు. అంతేకానీ, నోరు తెరిస్తే అబద్ధాలు చెప్పేటోడు.. తెలంగాణను దోచుకున్నోడు.. వందల ఎకరాల్లో ఫాంహౌసలు కట్టుకున్నోడు.. లక్ష కోట్ల రూపాయలు సంపాదించుకున్నోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకుని అబద్ధాలను విషప్రచారం చేసేటోడు తెలంగాణకు జాతిపిత ఎట్లయితడని తాటిచెట్టు లాగా పెరిగినాయన (హరీశ్‌రావు)ను అడుగుతున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటు వాఖ్యలు చేశారు.

**15 నెలల్లో రూ.1.53 కోట్ల అప్పులు కట్టినం**

తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రమని.. దాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ రోజు నెలకు రూ.500 కోట్ల అసలు, మిత్తి కట్టే అప్పుంటే.. ఈ రోజు అసలుకే ప్రతి నెలా రూ.6500 కోట్లు కడుతున్నామని చెప్పారు. మొత్తంగా రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. వీటికి అసలు, మిత్తి రూ.1.59 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని చెప్పా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల ఆదాయాన్ని తెచ్చుకుందని, ఆ డబ్బంతా ఎక్కడికి పో యిందని ప్రశ్నించారు. 'కేసీఆర్ చేసిన అప్పులకు రూ.1.53 లక్షల కోట్లు బ్యాంకులకు అసలు, మిత్తి కట్టినం. ఈ సొమ్ము ఉండుంటే 15 నెలల్లో 30 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేవాళ్లం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేసేవాళ్లం. 75 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేవాళ్లం' అని రేవంత్ అన్నారు. పాపాల భైరవుడు ఫాంహౌ స్‌లో రెస్ట్ తీసుకుంటూ, తన వాళ్లతో మమ్మల్ని తిట్టిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం, అప్పులపై ఉన్నది ఉన్నట్లుగా అసెంబ్లీలో చెబుతానని, ఆ ఆదాయాన్ని ఎలా వాడాలనేదానిపై ప్రజల సూచనలు తీసుకొని ముందుకెళ్తామని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులకు రూ.88 వేల కోట్లు అసలు, రూ.65 వేల కోట్ల మిత్తి కట్టామంటే రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితి ఉందో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఇక అప్పులు చేయబోమన్నారు. తెలంగాణ ఆదాయా న్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామని తెలిపారు.

## విద్యార్థుల ఆందోళనపై సర్కారు ఉక్కుపాదం
### సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కుట్ర: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 16 :



ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామంటూ ఇచ్చిన ఏడో గ్యారెంటీని కాంగ్రెస్ తుంగలో తొక్కిందని ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. వర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం దుర్మార్గపు చర్య అని, ఇది ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల భోజనంలో పురుగులు, బ్లేడ్లు వస్తుండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. రెండు బొగ్గు బ్లాకులను ఇప్పటికే ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టాలనుకోవడం మరో ప్రమాద హెచ్చరిక అని తెలిపారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని హెచ్చరించారు.

## ఓయూలో ఆందోళనల రద్దు ఉత్తర్వుపై.. భగ్గుమన్న విద్యార్థి సంఘాలు

- ఆర్ట్స్ కాలేజీ వద్ద విద్యార్థుల ఆందోళన
- ధర్నా.. సర్క్యులర్ పత్రాల దహనం



**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 16:** వర్సిటీలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, నినాదాలను నిషేధిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌పై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నమే ఈ సర్క్యులర్ అని ఆరోపించాయి. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు ఆదివారం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో భేటీ అయ్యారు. అనంతరం ఆందోళన నిర్వహించి, సర్క్యులర్ ప్రతులను తగులబెట్టారు. వర్సిటీ అధికారుల నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి కార్యాచరణను రూపొందించారు. ఈ ధర్నాలో ఏబీవీపీ, యూటీఏసీటీఎస్, ఎన్ఎసయూఐ తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఆంధ్రా పాలకులు ఇలాంటి ఆంక్షలు పెట్టి ఉంటే.. వర్సిటీలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగి ఉండేది కాదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో నిర్బంధాలను అడ్డుకుంటామన్నారు. విద్యార్థి సంఘాలతో చర్చించకుండా.. ఈ నిర్ణయాన్ని తీసుకోవడం దారుణమన్నారు. ఐదు నెలల వీసీ పాలనలో.. సమస్యలు చెప్పుకొనేందుకు వెళ్లిన దివ్యాంగ విద్యార్థులను అమానుషంగా అరెస్టు చేయించి, వారిపై కేసులు పెట్టారంటూ మండిపడ్డారు. వర్సిటీ అధికారుల నిర్ణయంపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ సి.కాశీం, ఏఐడీఎసవో రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్‌రాజ్ సైతం తాజా సర్క్యులర్‌ను తప్పుబట్టారు.

## బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారు

### వరంగల్ ఇంఛార్జి మంత్రివర్యులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలిసమయం వరంగల్ మార్చి 16**

జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వరంగల్ ఇంఛార్జి మంత్రివర్యులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత ఎక్కువ నిధులు తీసుకొచ్చిన ఘనత కడియం శ్రీహరిదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే చెప్పిన అంశాలనే కాదు.. సంక్షేమం కోసం.. చెప్పని అంశాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా... అన్ని హామీలను అమలు చేస్తున్నామన్నారు. రాబోయేది కూడా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు మాత్రం పగటి కలలు కనడం మానలేదని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే ఎందుకు కూలిపోయిందని మండిపడ్డారు. సభలో స్పీకర్ పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని సస్పెండ్ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. అపార అనుభవం అని చెప్పుకునే వాళ్ళు 15 నెలల్లో రెండుసార్లు మాత్రమే సభకు వచ్చారని, ఆ అనుభవంతో సలహాలు సూచనలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను మెచ్చుకోకపోయినా.. అభివృద్ధిని అడ్డుకోకుండా ఉంటే చాలని అన్నారు. జగన్ తో కుమ్మక్కయ్యి కృష్ణా జలాలను ఏపీ చేతిలో పెట్టి ఇప్పుడు కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నాయకులు నాటకాలు అడుతున్నారని పేర్కొన్నారు. లోక సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చినప్పటికీ ఆ పార్టీ వాళ్ళు ఇంకా కలలు కంటున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు.

## రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ వరంగల్

- అభివృద్ధిలో తగ్గేదేలే!
- ఆర్థిక అవస్థలున్నా..అదిగమిస్తాం
- రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటాం
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ మార్చి 16**

అభివృద్ధిలో తగ్గేదేలే!ఆర్థిక అవస్థలున్నా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో ఎలాంటి వెనకడుగు వేయబోదని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సురేఖ మాట్లాడారు. ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం కష్టపడుతున్న సీఎం రేవంతన్నకు తాము అంతా అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక.. వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. వరంగల్ రెండో రాజధాని లాగా అభివృద్ధి చేయడం మాకు సంతోషమన్నారు. మా ప్రాంతానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ ఒక మంచి టూరిజం స్పాట్ లాగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు. రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ ఈ వరంగల్, రేవంతన్న మాట ఇస్తే తప్పరని.. పాత వరంగల్ ను కొత్తగా.. సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్టు, టెక్సటైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయి.. వీటి కోసం సీఎం ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లకు ఐడి కార్డులు,

# ఇన్సూరెన్స్ కాపీలు, డైరీలు అందజేత..

### మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి16:**
మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా, నియోజకవర్గ, మండల కో ఆర్డినేటర్ల కు టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మరియు టీజీటీ ఎస్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్ గారి సహకారంతో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గారి చేతుల మీదుగా టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ అంబాల శివకుమార్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ కాపీలు, డైరీలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటదని అందులో భాగంగానే టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మరియు టీజీటీ ఎస్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్ గారు తన సొంత ఖర్చులతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ లు, డైరీలు ఇవ్వడం గొప్ప విషయమని సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారంటీలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నిరుద్యోగులకు ఒకే సంవత్సరంలో ఇచ్చిన 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన అంశాలతో పాటు ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు గ్రామ గ్రామాన చేరువ చేయాలని అందరిని కాపాడుకునే భాధ్యత తీసుకుంటామని అందరూ పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల పి ఏ సి ఎస్ డైరెక్టర్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జూలకంటి సీతారాం రెడ్డి, మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి, పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ దునుకు రాము, భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ ప్రేమ్, డోర్నకల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ గుగులోతు నవీన్, మహబూబాబాద్ కో-కో ఆర్డినేటర్ తవిశెట్టి రాకేష్, షేక్ ఖాజా పాషా, మరిపెడ టౌన్ కోఆర్డినేటర్ గుగులోతు రాజేష్, కురవి మండలం కోఆర్డినేటర్ మాలోత్ రమేష్ నాయక్ , గార్ల మండలం కోఆర్డినేటర్ నవీన్,సీరోల్ మండలం కోఆర్డినేటర్ బానోతు సాయి కుమార్ , నాళ్ళ కిరణ్, మాలిక్ చౌహాన్ తధితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలో జర్నలిస్టుల లెక్కలు తేలనున్నాయి

### డబ్ల్యూ జే ఐ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ తాడూరి కరుణా కర్



**తొలి సమయం హైదరాబాద్ మర్చి 16**
శాసనసభ్యులు సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల తో రాష్ట్రం లోని జర్నలిస్టుల లెక్కలు తెల్చే పరిస్థితులు ఏర్పడ్డాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు టీయుడబ్ల్యూజే నుండి వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణలో చేరుతున్న సందర్భంగా ఆదివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలోని ప్రెస్ క్లబ్ కమిటీని ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ జర్నలిస్టులను గుర్తించడానికి ప్రాతిపదిక, ప్రమాణాలను కూడా ముఖ్యమంత్రి నిర్దేశిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో జర్నలిస్టుల స్థితిగతుల పరిశీలనకు ఉద్దేశించిన మీడియా అకాడమీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నప్పటికీ, దాని కర్తవ్య నిర్వహణలో వైఫల్యాలే ముఖ్యమంత్రి అసహనానికి కారణమై ఉంటుందని జర్నలిస్ట్ సమాజం భావిస్తోందన్నారు. రాష్ట్రంలో అసలు, సిసలు జర్నలిస్టుల లెక్కలు తీర్చే కార్యాన్ని ప్రభుత్వం, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న మీడియా అకాడమీలలో ఎవరు నిర్వర్తిస్తారో అదే వేదికగా ముఖ్యమంత్రి ప్రకటిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా, వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలో సవరణలకే దిక్కు లేనప్పుడు అవసరమైతే ఇక్కడ చట్టాలు తీసుకు వస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం బాగానే ఉన్నా, ఆచరణ సాధ్యమేనా అని ప్రశ్నించారు. జర్నలిస్టులను గుర్తించడానికి ఉన్న ప్రమాణాలు ఏమిటి? అందుకు అక్రిడిటేషన్ కార్డులే ప్రాతిపదికగా నిలుస్తాయా, సంస్థలు ఇచ్చే ఐడెంటి కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయా అన్న విషయంపై కూడా స్పష్టత ఇస్తే బావుంటుందన్నారు. అన్ని వృత్తులు, సంఘాలలో అందరూ నిజాయితీపరులే ఉండాలని భావించడంలో అర్థం లేదని, అందుకు జర్నలిజం వృత్తి కూడా మినహాయింపు కాదన్నారు. అంతమాత్రాన మొత్తం జర్నలిస్టు సమాజాన్ని బజారున నిలబెడదామని అనుకోవడంలో అర్థం లేదన్నారు. అక్రిడిటేషన్ల నిబంధనలు తయారు చేయడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ అధ్యక్షుని నిష్క్రియ ప్రియత్నంవల్ల ఈరోజుకు అందుకు సంబంధించి అడుగు ముందుకు పడలేదని, దీంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్లను రెన్యువల్ చేయించాల్సిన దుస్థితి దాపురించిందని అన్నారు. మీడియా అకాడమీ పాలకవర్గానికి ప్రభుత్వం ఆమోదం ముద్ర వేసి ఏడాది పూర్తవుతున్నా, గ్రామీణ జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించలేని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ఈ వైఫల్యాల నుండి జర్నలిస్టు సమాజాన్ని దారి మరల్చేందుకు రాష్ట్రాలు తమకు మించిన సంఘం లేదని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. తమది మొనగాడు సంఘమని ఒక నాయకుడు ఛాతి విరుచుకుంటున్నాడని, జర్నలిస్టులను మోసం చేయడంలో, వారిని అడ్డం పెట్టుకొని తాములబ్ధి పొందడంలో వాళ్లది మొనగాడు సంఘమేనని తెలిపారు.డబ్ల్యూజెఐ సిరిసిల్ల బాధ్యుడు గంగు సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. అధ్యక్షునిగా అబ్రమేని దేవేందర్, అధ్యక్షులుగా మేకర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారెడ్ల రాజ్ కిరణ్ రెడ్డి, కోశాధికారిగా ఏర్పుల రాజు ఎన్నికయ్యారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# కడియం కి అండగా ఉండండి...అభివృద్ధి నేను చూసుకుంటా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో శివుని పల్లిలో జరిగిన భారీ బహిరంగ సభ**



**తొలిసమయం వరంగల్ మార్చి 16**
ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మీరందరూ అండగా ఉండండి నియోజకవర్గ అభివృద్ధి నేను చూసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో లోని శివుని పల్లిలో జరిగిన భారీ బహిరంగ సభకు హాజరై నియోజకవర్గంలో రూ. 630.27 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు ఇందులో భాగంగానే విద్యా శాఖకు సంబంధించి జాఫర్గడ్ మండలం, కోనాయచలం గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయానికి, అలాగే నియోజకవర్గ కేంద్రంలో రూ. 5.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఆరోగ్య శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో రూ. 45.5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి భవనానికి, ఆర్%డ%బీ శాఖకు సంబంధించి నియోజకవర్గ కేంద్రంలో రూ. 26 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయానికి, నీటి పారుదల శాఖకు సంబంధించి రూ.148.76 కోట్లతో జేసీఆర్డీఎల్ఐఎస్ ఫేస్ - 2 కింద ఆర్ఎస్ ఘనపూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణ పనులకు, నియోజకవర్గంలోని ప్రజాపాలన గ్రామసభ మోడల్ గ్రామాల్లో రూ. 25.6 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల కోసం రూ. 38.5 కోట్లు, లివిద్యుత్ శాఖకు సంబంధించి రూ. కోటితో నియోజకవర్గ పరిధిలో టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయానికి, అలాగే రూ. 2.26 కోట్లతో రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.29 కోట్లతో జాఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.5 కోట్లతో చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.48 కోట్లతో రఘునాథపల్లి మండలం, ఫతేషాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 1.48 కోట్లతో ధర్మసాగర్ లో రాయగూడెం ఉప కేంద్రం ప్రారంభోత్సవం, గిరిజన సంక్షేమ శాఖ కు సంబంధించి రూ. 23.89 కోట్లతో బంజారా భవన్, బీటీ రోడ్ల నిర్మాణం, కుడా కింద రూ. 1.76 కోట్లతో పెద్దపెండియాల్ గ్రామంలో రోడ్ల విస్తరణ పనులు, అదే విధంగా రూ. 2.10 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బస్సులు, ఉద్యాన వన శాఖ కు సంబంధించి ఆయిల్ సీడ్ కలెక్షన్ సెంటర్ కోసం రూ. 0.65 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఎల మూర్తి,నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, గుడి వంశీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లానేరస్థుడు

# పూన్నేం రాజు అరెస్ట్

**వివిధ జిల్లాలో 11 కేసులలోని 108 గ్రాముల బంగారం స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు**




**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 16:**
మధ్యాహ్నం 1గంట సమయంలో సిసిఎస్ సిఐ హాతిరం, ఎస్ఐ లు తహేర్ బాబా, గోపి, కురవి ఎస్ఐ గంద్రాతి సతీష్ లు కురవిలో పెట్రోలింగ్ చేయుచుండగా కురవి బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతనిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పగటిపూట ఇళ్లలో దొంగతనాలు చేసే వ్యక్తి పున్నెం రాజు గా గుర్తించారు. కారేపల్లి మండలం, మాదారం గ్రామానికి చెందిన రాజు ను విచారించగా, అతను జూలై 2024 నుండి మార్చి 2025 వరకు చేసిన చోరీలకు పాల్పడిన వివరాలు.. 1)కురవి పోలీస్ స్టేషన్ తేజావత్ తండా, కంచర్లగూడెం లో-01 2)కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో- 05 దొంగతనాలు, 3)కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో -03 దొంగతనాలు, టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి , భద్రాద్రికొత్తగూడెంలో -02 దొంగతనాలు, అన్ని కలిపి మొత్తం 11 దొంగతనాలు చేసాడు. అతని నుండి 108 గ్రాముల బంగారం జప్తు చేయడమైంది. అంతర జిల్లా దొంగ ని పట్టుకొని ఇన్ని కేసు లను చేదించిన సిసిఎస్ సిఐ హతిరం, ఎస్ఐ తాహెర్ బాబా, గోపి, గంద్రాతి సతీష్ లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మహాబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావులు అభినంధించి వారికి రివార్డ్స్ అందచేశారు.

### ప్రజలతో మమేకం- పాలకుర్తి మండలం

### తొర్రూరు (జె) గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మార్చి16**
పాలకుర్తి నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ముగించుకొని వెళ్తున్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి (జె) తొర్రూరు గ్రామం వద్ద ఎమ్మెల్యే కూరగాయ వ్యాపారుల వద్ద నిల్చొని "అందరూ బాగున్నారా అక్క?" అంటూ వారితో మాట్లాడారు. మహిళలు ఎమ్మెల్యేని అత్యంత సంతోషంగా ఆహ్వానిం చి, తమ జీవన స్థితిగతులు గురించి వివరించారు.వారి సమస్యలు, వ్యాపారంలో ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి తెలుసుకున్నారు.. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చిన్న వ్యాపారాలు నిర్వహించే మహిళలకు ప్రభుత్వ పథకా లను అర్హత మేరకు అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వం రైతులను, చిన్న వ్యాపారులను ఆదుకునేందుకు అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించారు.. ఇలా ప్రజలతో మమేకమవడం, సాధా రణ ప్రజల మధ్య స్వేచ్ఛగా మెలగడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. "ఎప్పుడూ అలా మా అక్కలా చెల్లాల ఉంటారు" అంటూ మహిళ లు చెప్పుకున్నారు.ఈసన్నివేశం గ్రామస్తులహృదయాలను దోచుకుం ది. ప్రజా నాయకురాలు ప్రజల మధ్య నేరుగా మమేకమై, వారి గమనాన్ని అర్థం చేసుకోవడమే నిజమైన నాయకత్వ లక్షణమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## పథకం ప్రకారమే

## బానోత్ కిరణ్ కుమార్ పై దాడి : చీకటి కార్తీక్

**పాలేరు అసెంబ్లీ ఐవైసి అధ్యక్షుడిని ఫోన్ లో పరామర్శించిన మంత్రి పొంగులేటి**



**తొలి సమయం, ఖమ్మం మార్చి 16 :** పథకం ప్రకారమే పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ కుమార్ పై బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ దాడి చేయించారని, ఇలాంటి కవ్వింపు చర్యలు సరైనవి కావని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రేరేపిత దాడుల్లో గాయపడ్డ కిరణ్ కుమార్ ను తన బృందంతో కలిసి పరామర్శించి దాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఫోన్ కాల్ చేసి దాడికి సంబంధించిన వివరాలను చీకటి కార్తీక్ తెలియజేశారు. దాడికి గురైన పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ ను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాడి వివరాలు తెలుసుకొని మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్య బద్ధంగా నడవాలనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని, నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి చూసి తట్టుకోలేక చేస్తున్న చిల్లర చేష్టలకు సమాధానం చెప్పే రోజు త్వరలోనే వస్తుందని, ధైర్యంగా తమ ముందు నిలబడలేని బిఆర్ఎస్ నాయకులు మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఘటన విషయాన్ని జాతీయ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, అధిష్టానం ద్రుష్టికి తీసుకెళ్తానని చీకటి కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటి కార్తీక్ వెంట భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ఖమ్మం రూరల్ మండల కమిటీ సభ్యులు నవీన్, మధు, సతీష్, రాకేష్, శివ, సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆఫర్ లతో ఐక్యూ ఫ్యాషన్ గ్రాండ్ ఓపెనింగ్

## హన్మకొండ గ్రీన్ స్క్వేర్ ప్లాజాలో


**తొలి సమయం వరంగల్ మార్చి 16**
చారిత్రాత్మకమైన వరంగల్ నగరంలోని అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ అయిన గ్రీన్ స్క్వేర్ ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాప్ నంబర్ %దీ%14 హన్మకొండ లో ఐక్యూ ఫ్యాషన్ షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హజ్రత్ ఖ్వాజా యాకూబ్ షా సాహెబ్ మరియు స్థానిక డివిజన్ %+ఔవీజ% కార్పొరేటర్ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, హజ్రత్ ఖ్వాజా యాకూబ్ షా మాట్లాడుతూ, రంజాన్ మాసం సంవత్సరానికి ఒకసారి వస్తుందని, దీనిలో మొదటి పది రోజులు దీవెనలు మరియు ఆశీర్వాదాలతో కూడుకున్నవని అన్నారు. రెండవ పది రోజులు క్షమాపణ కోసం మరియు మూడవ పది రోజులు నరకం నుండి విముక్తి కోసం. ఈ నెలలో, ముఖ్యంగా యువకులు మరియు మహిళలు మార్కెట్లలో తక్కువగా బయటకు వెళ్లాలి. ముఖ్యంగా యువత మసీదులలో ఎక్కువగా ప్రార్థనలు చేయాలని, మహిళలు ఇంట్లో ఎక్కువగా ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు. ఈద్ పండుగ ఆనందకరమైన సందర్భంగా, పేదలు, నిరుపేదలు, అనాథలు మరియు నిరుపేదలను ప్రత్యేకంగా చూసుకోవాలి, ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం హెూలీ మరియు రంజాన్ ఒకే నెలలో రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మరియు ఇక్కడ అన్ని మతాల ప్రజలు నివసిస్తున్నారు. మరియు ఒకరినొకరు గౌరవించుకుంటారు. ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా, ఐక్యూ ఫ్యాషన్ షోరూమ్ యజమానులు ఖవాజా హబీబ్ మరియు ఖవాజా హసీబ్



మీడియాతో మాట్లాడుతూ, రంజాన్ సందర్భంగా, భారతదేశంలోని పరిశ్రమల నుండి మా షోరూమ్‌లో మీ కోసం అన్ని రకాల బ్రాండ్‌ల నుండి సరికొత్త దుస్తులను ప్రత్యేక తగ్గింపులతో ఆర్డర్ చేశామని అన్నారు. ఇందులో జీన్స్, షర్టులు, టీ-షర్టులు, కాటన్ ప్యాంటు మరియు ఫార్మల్స్ ఉన్నాయి, వీటితో పాటు, రంజాన్ సందర్భంగా పఠానీ, లాలాచి పైజామా, కుర్తా, సద్రి, జాకెట్స్ మరియు పురుషుల ఉపకరణాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, స్నేహితులు, బంధువులు మరియు ప్రియమైనవారు యజమానులు ఖవాజా హబీబ్ మరియు ఖవాజా హసీబ్‌ల పై శాలువాలు కప్పి ఐ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్

**తొలిసమయం, ఇల్లందు.మార్చి,16**
దాట్ల వెంకటేశ్వర్లు పుత్రిక భవ్య వివాహ శుభ ముహూర్త శుభ కార్యక్రమం లో సంఘసంస్కర్త పర్యావరణవేత్త గాయత్రి పరివార్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పాల్గొని నూతన వధూవరులు భవ్య - చైతన్యా ల కు వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీరామ శర్మ ఆచార్య వందనీయ మాతా భగవతి దేవి శర్మ గార్ల ఆశీస్సులతో గృహమే స్వర్గసీమ ప్రతిజ్ఞ పత్రాన్ని బహుకరించి శతమానం భవతి అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు కొత్తగూడెం గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్యాలక్ష్మి, శ్రీరంగం సంపత్ కుమార్ భద్రాచలం, జి సుగుణా రావు నేచురోపతి కన్సల్టెంట్ కొత్తగూడెం, మొక్కల సాంబయ్య ఏన్కూరు, ప్రకృతి ప్రకాష్ వరంగల్, గ్రీన్ వారియర్స్ రాజు వెంకటేష్ ఇల్లందు, ముస్తఫా రామవరం పరిరక్షణ చైర్మన్ తదితర సేవా ప్రముఖులు పాల్గొన్నారని సతీష్ ఖండేల్వాల్ తెలిపారు.



# వాల్మీకి,బోయలను ఎస్టీ లలో కలపడం చట్ట విరుద్ధం

### ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ" కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్

**తొలిసమయం కొత్తగూడ మార్చి 16**
ఇటీవల పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలంగాణ రాష్టం లో ఉన్న వాల్మీకి,బోయ కులస్థులను ఎస్టీ జాబితలో చేర్చండని పార్లమెంట్ సమావేశం లో వాది%శీ%చడం తో ఆదివాసీలు తీవ్ర అగ్రహానికి లోనవుతున్నారని "ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ" కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ మండి పడ్డారు.ఆదివారం ఓ ప్రకటన లో పూనెం సందీప్ కుమార్ మాట్లాడుతూ..గతం లో ఎస్టీ జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని కులాలను ఎస్టీ జాబితలో అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయం చేస్తుందని.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లప్ప కమిషన్ పేరుతో ఇతర



కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని ప్రయత్నం చేసిందని అ ప్రయత్నన్ని ఆదివాసీలు తిప్పి కొట్టారని ఇప్పుడు బీజేపీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తన రాజకీయ లబ్ది కోసం వాల్మీకీ, బోయ కులాలను ఎస్టీ లల్లో కలపాలని ప్రకటన చేయడం విడ్డురంగ ఉందని.ఇటువంటి ఆలోచనలు మానుకోవాలని రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆదివాసీలను ఆగం చేస్తే భవిష్యత్తు లో ఆదివాసీలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీ లను కేవలం ఓటు హక్కు కొరకు మాత్రమే వాడుకుంటూ వారి హక్కులను , చట్టలను రిజర్వేషన్లల పై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని అన్నారు.ఆదివాసీలను మోసం చేస్తే సహించేది లేదని ఆదివాసులు మొల్కొని ఏజెన్సీ లో రాజకీయ పార్టీలను బహిష్కరించే రోజులు తప్పక వస్తాయని అన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలు

**తొలిసమయం, ఇల్లందు. మార్చి 16.**
ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 18 వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని అన్నారు. భాష



ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధారణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. మద్రాస్ రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి బాధలపై ఉద్యమించి భాష ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణం అనంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, గందే సురేష్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, నాగరాజు, సత్య ఒదర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్ల కు కనీస వేతనం ఇవ్వాలి : మంత్రి పొంగులేటికి వినతి

**తొలిసమయం, ఇల్లందు. మార్చి 16.**
సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం రొల్లపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు కు నీరందించాలి. ఇల్లందు రెవెన్యూ డివిజన్ గా మార్చి, కొమరారం, సుదిమళ్ళ, బోడు లను కొత్తమండలాలు గాఏర్పాటు చేయాలి:సీఐటీయూ ఇల్లందు జే కే ఓపెన్ కాస్ట్ విస్తరణ ను వెంటనే చేసి కార్మికులకు ఇక్కడే సర్దు బాటు చేయాలి సీఐటీయూఇల్లందు సీఐటీయూ అధ్వర్యంలో ఆదివారం నాడు 100పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేయడానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ ల ప్రతినిధి బృందం కలసి వినతి పత్రాలు అందజేశారు.ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ , ఎన్ ఈ పీ లను రద్దు చేయాలి,అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు చెప్పినట్లు గ్రాట్యూటి వర్తింప జేయాలని, మినీ టీచర్ల కు పూర్తి వేతనం ఇవ్వాలని , ఆశా వర్కర్ లకు ఎన్నికల హామి



లో భాగమైన 18వేలు, మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేలు వేతనం ఇవ్వాలని,గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లలో పని చేస్తున్న డైలివేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించే జీ ఓ 64 ను రద్దు చేసి,కలెక్టర్ జీ ఓ ప్రకారం పాత వేతనాలు చెల్లించాలని కోరుతూ ఇల్లందు రెవెన్యూ డివిజన్ గా మార్చి కొమరారం, సుదిమళ్ళ, బోడు లను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని,ఇల్లందు ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వలసలు నివారించాలని, జే కే 5 ఓసీ ఎక్సటెన్షన్ అనుమతులు వెంటనే వచ్చే విధంగా కృషి చేయాలని, కార్మికుల బదిలీలు నిలుపుదల చేయాలని,ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు కు నీరు అందించాలని కోరుతూ వినతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి సమర్పించడం జరిగిందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు.

# వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**లక్షెట్టిపేట మార్చ్16**
పట్టణంలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య మహాసభ , మహిళా సంఘం, జిల్లా శాఖ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి అమరుడయ్యాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో అహింస పద్ధతిలో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు చెట్ల రమేష్ రాజమౌళి కట్కం రమేష్ తాటికొండ శ్రీనివాస్ కృష్ణమోహన్ మహేందర్ జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రధాన కార్యదర్శి నరెందుల సాహితి, రాధిక ,లావణ్య, సంధ్య, అనూష, లత శ్రీ, సరిత , దివ్య, రమాదేవి ,ఆర్ పద్మ, వి పద్మ, దీపిక,టి పద్మ , తదితరులు పాల్గొన్నారు.

# "నీళ్ల ఉరి"

### (ఇల్లందు గుండె గాయం సీతారామా)

సింగరేణి కొంగు బంగారం
బయ్యారం ఉక్కు సింగారం
గార్ల బైరటీస్, మాదారం
డోలామైట్
మామిడి గుండాల లాటరైట్
తనువంతా తవ్వినా తరగని
గనులు
ఖనిజ నిక్షేపాల రత్న గర్భ ఇల్లందు
అందమైన అడవులు
వరస గుట్టల మణి హారాలు
ప్రజా పోరాట కేంద్రాలు
పండు వెన్నెల పలకరింపులు
తలాపున పారుతున్న గోదావరి
తరలిపోతున్న పాఖాల
అర్ధ శతాబ్దపు కన్నీరు
కలగా మిగిలిన మున్నేరు
మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు
బయ్యారం పెద్ద చెరువు
అదొక నెరవేరని ఎన్నికల
వాగ్దానం
మాటలు కోటలు దాటుతున్న
నేతలు గడప దాటని వైనం
బొగ్గు బావుల బొందల గడ్డలు
నిలువెల్లా గాయాలు
కష్టజీవుల ఖారా?నాలు
నిరాదరణకు నిలయాలు
అభివృద్ధికి నోచుకోని బొగ్గుట్ట
ఆదివాసీ పల్లెలు గిరిజన తండాలు
ఇల్లందు గుండె గాయం
సీతారామా ప్రాజెక్ట్
సింగరేణిలో చీము నెత్తురు
చచ్చిందా!
నల్ల నేలలో ఎర్ర సూరీళ్ళు
ఏమైపోయారు!
ప్రపంచానికి వెలుగు నిచ్చిన
బొగ్గుట్ట మసిబారిపోతుంది
సీరులు కురిపించే సింగరేణికి
వలపోత తప్పదా!
ఛీద్రమవుతున్న బొగ్గుట్ట బతుకు
చిత్రం మారదా!
నీళ్ల దోపిడీ నిగ్గుదేల్చి
కిరాయి దారుల పరాయి పాలన
సహించబోమని
కొట్లాడి తెచ్చుకున్న
తెలంగాణ స్వరాష్ట్రంలో
సొంత పాలకుల నీళ్ల దోపిడీ
బొగ్గుట్టకు శాపం కానుంది
ఇల్లందు ఏజెన్సీ ఎడారిగా
మారనుంది
నాడు దుమ్ముగూడెం టైల్ పాండ్
రద్దుకై
కొట్లాడి సాధించినోళ్ళం
నేడు సీతారామా నీళ్ల దోపిడీ
దొంగల మీద ప్రేమ దేని కోసం?
పంటలు పోతున్నాయి
భూములు కోల్పోపోతున్నాం
తడారుతున్న గొంతులు
గుక్కెడు నీళ్ల కోసం
తండ్లాడుతున్నాయి
అమాయక ఆదివాసీ బతుకులు
ఆగమవుతున్నాయి
ఇల్లందుకు నీళ్లు ఇవ్వారా?
నిధులివ్వరా?
కనికరం లేని, కన్నీళ్లు తూడవని
మీరా పాలకులు?
ఇల్లందుకు ఎగనామం పెట్టి
సీతారామా నీళ్లను నిధులను
పాలేరుకు తరలించే
కుట్రలెందుకు?
పాలేరు టూ సత్తుపల్లి వయా
ఖమ్మం
నాగార్జునా సాగర్ ఆయకట్టు
రెండో పంటకు నీళ్లను స్థిరీకరించే
కుట్రల మీద కాయిస్నూ దేనికి?
కపట నాయకుల కాళ్లు పట్టనికి
చేతులేలా వస్తున్నాయి?
ఖమ్మం గుమ్మంలో
కళకళలాడుతున్న కమ్మదనం
జెండా! ఏజెండా! రెపరెపలు
ఎందుకో తెలియదా!
బొగ్గు పొరల్లో వెల్లువెత్తిన
నాటి చైతన్యం ఆవిరయ్యిందా !
రోళ్లపాడును రద్దు చేసి
సీతారామా ప్రాజెక్టు నీళ్లను
తరలిస్తూ
ఇల్లందు గొంతు కోసే
సొంత పాలకుల చర్యలను
పాతరేద్దాం!
నీళ్ల దొంగల నీల్గుడు కుట్రలను
బట్ట బయలు చేద్దాం!
పగలని కుండ
అదే మా నీళ్లు మాకు కావాలి
మా బీళ్లు పచ్చని పంట పొలాలు
కావాలి
బొగ్గుట్ట ఆరిపోని వెలుగు కావాలి

సీతారామ ప్రాజెక్టు నీళ్లు
ఆదివాసి ప్రజల కాళ్ళు కడగాలి
అధికార ప్రతిపక్ష నాయకుల
అజ్ఞానపు ధోరణి వీడాలి
శావ చచ్చిన రాజకీయాలకు
స్వస్తి పలకాలి!
సన్యాసుల్లా సాగిలపడవద్దు
నిటారుగా నిలబడి కొట్లాడాలి
కాలువలు - కాన్నీళ్లు మాకా?
పంటలు - పన్నీరు మీకా?
నేల తల్లి గుండె కోత మాకా?
జల సిరులు మీకా?
సిగ్గు లేని పాలకులను
నిగ్గదీసి అడుగుదాం!
సీతారామా ప్రాజెక్టులో
ఇల్లందు వాటా ఎంతని?
ఏదని?
ఇల్లందు అడవులను
ఎడారి కానివ్వమని
శపథం పూనుదాం
జెండాలు ఏజెండాలు పక్కనపెట్టి
నేతలంతా ఏకమవ్వాలి
సీతారామ ప్రాజెక్టు నీళ్లను
ఇల్లందు బీళ్లకు మళ్ళించాలి
బొగ్గుట్ట పచ్చని వస్త్రం కావాలి
ఆదివాసీ పల్లెల్లో జల కళ రావాలి
పసిడి రాశుల - పూల వనం
కావాలి
జింక పిల్లలు పరుగు పెట్టాలి
లేడి పిల్లలు చిందులెయ్యాలి
ఆదివాసీ హక్కులకు
జనమంతా హామీ పడాలి
సావో రేవో
సమరంలోనే తేల్చుకోవాలి
బొగ్గుట బతుకు చిత్రాన్ని
మానవీయ కోణంలో
నిలుపుకోవాలి
(సీతారామా ప్రాజెక్టు కాలువల
క్రింద భూములు కోల్పోతున్న
ఇల్లందు నియోజిక వర్గానికి
నీళ్లివ్వకుండా నాగార్జునా సాగర్
ఆయకట్టుగా వున్నా పాలేరు
రిజర్వాయర్ కు నీళ్లందించే
పాలకుల కుట్రలను నిరసిస్తూ)

**విశ్వ జంపాల, న్యాయవాది**
**విశ్వ సమాజం వ్యవస్థాపకులు**
**మొబైల్. 7793968907**

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం పాలకుర్తి మార్చి 16**



ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26,80,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు..ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**తొలి సమయం తొర్రూరు మార్చి 16**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు స్టేషన్ ఘనపూర్, శివునిపల్లికి చెరుకున్న తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఏ రేవంత్ రెడ్డి కి మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎంపీ లతో కలిసి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన పలికిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి రెడ్యా నాయక్



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 16**

దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో వల్లపు రాజు సుభద్ర దంపతుల కుమారుడు వల్లపు లోకేష్ - ఉదయశ్రీ ల వివాహ వేడుక జరిగినది. ఈ వివాహానికి మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బారాస మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, మాజీ ఎంపీపీ ఓలాద్రి ఉమామలారెడ్డి, మండల బారాస యువజన అధ్యక్షుడు వీరబోయిన కిషోర్, బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ, రాచకొండ రామ్మూర్తి, మంగి రామ్మూర్తి, చామకూరి వెంకన్న, కన్నా అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 16**



చిన్న గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించిన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, టీపీసీసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గౌడ్, కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీధర్ ,కందికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు సైదులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు..

## కేంద్రం బిగ్ షాక్.. ఇందిరమ్మ ఇళ్లకు బ్రేక్!

**తొలి సమయం, హైదరాబాద్ మర్చి 16:**



తెలంగాణ సర్కార్ కు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై మరో సర్వే చేయాలని కేంద్రం ఆదేశించింది. కేంద్రప్రభుత్వం రూపొందించిన యాప్ లో వివరాలు నమోదు చేస్తేనే నిధులిస్తామని సెంట్రల్ గవర్నమెంట్ తెలిపింది. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం 23 లక్షల మంది లబ్దిదారులను ఫైనల్ చేసింది. రాష్ట్రప్రభుత్వం ఫైనల్ చేసిన జాబితాను పరిగణలోకి తీసుకోలేమని కేంద్రం స్పష్టం చేసింది.

# పేదవాడికి అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజీ పడేది లేదు**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రాబోయే కాలంలో 20 లక్షల ఇల్లు లు కట్టి తీరుతాం**

**విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 11 వేల 600 కోట్లు మంజూరు**

**గత ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించింది**

**ఇల్లందు పర్యటనలో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం- పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**తొలిసమయం, ఇల్లందు మార్చి 16 :**

నియోజకవర్గంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో మంజూరైనటువంటి 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు గాను 416500 ఇళ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం జరిగిందని ఇది చాలా శుభ పరిణామన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడిద్దని ఆయన అన్నారు. ఇల్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదవాళ్లలో బహు పేద వాళ్లందరికీ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పేదవాడికి అండగా ఉండటమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. అనంతరం ఇల్లందు పట్టణంలో సుమారు 37 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక పరిజ్ఞానంతో, ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఇందిరమ్మ రాజ్యంలో విద్య మరియు వైద్యం కి పెద్ద పీట ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని అన్నారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన,బిసి, రైతుల అభివృద్ధి మరియు పేదవాడికి చేసే



సహాయం లో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రెండు వందల కోట్ల రూపాయల తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి విడతగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు గాను 11600 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇల్లందు మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్ పనులకు, ఇల్లందు మండలం రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మరియు ఇల్లందు మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు 4 కోట్ల 46 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రత్యేక మరమత్తు పనులు మరియు బీటీ రోడ్ రెన్యువల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అన్ని పనులను టెండర్ గడువు లోపు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది త్యాగాల చరిత్ర

**చెప్పింది చేయడం చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజం**

**మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**కాంగ్రెస్ అంటేనే అన్ని రంగాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం**

**మహిళా సంఘాలకు 21, 600 కోట్ల మేరా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**తొలిసమయం వరంగల్ మార్చి 16**



జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రభుత్వం అంటేనే అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, స్వయం సహాయక సంఘాలకు అన్ని బాధ్యతలను అప్పగించారు. ఇప్పటివరకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని, మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని కడియం శ్రీహరి పిలుపుతో మండు టెండను లెక్క చేయకుండా తరలివచ్చిన మహిళామణులందరికి పాదాభివందనాలు అంటూ చెప్పింది చేయడం..చేయగలిగేదే చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి నైజం అని ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గానికి 800 కోట్లకు పైగా నిధులిచ్చిన అభివృద్ధి ప్రధాత రేవంత్ రెడ్డి అనికాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం కాంగ్రెస్ అంటేనే అన్ని రంగాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం కాంగ్రెస్ అంటేనే పేదలకు కూడు గూడు ఇవ్వడం వీటన్నింటిని రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తోంది తెలంగాణ వస్తే ఇంటింటికో ఉద్యోగం అని టీఆర్ఎస్ రంగుల ప్రపంచాన్ని చూపింది బీఆర్ఎస్ 10 ఏండ్లలో 84 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు కాని పది నెలల కాలంలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దాని బీఆర్ఎస్ హయంలో ప్రజలకు లక్ష ఇండ్లు కూడా రాలేదు అదే మా ప్రజా ప్రభుత్వం ఒకే సారి నాలుగన్నర లక్షల ఇండ్లకు మంజూరు చేసింది మేము ఉద్యోగాలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కల్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు ఇండ్లిస్తుంటే ఓర్వ లేకపోతున్నారు బీఆర్ఎస్ అంటే మహిళలను అణగదొక్కడం, అట్టడుగు వర్గాలను అణచివేడం,. అహంకారాన్ని ప్రదర్శించడం30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణను చట్టబద్దం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదాని వంద ఏండ్ల తర్వాత కుల గణన చేసి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా చట్టం చేయబోతున్నాం మహిళా సంఘాలకు 21, 600 కోట్ల మేరా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం ఉచిత బస్సు ప్రయాణం కాదు...బస్సును నిర్వహించే అధికారం ఇచ్చి మహిళలను ఓనర్లుగా మార్చాం సోలార్ విద్యుత్ ప్లాంట్లు సోదరి మణులకు ఇస్తున్నాం సొంత అన్నదమ్ములే అన్ని సార్లు ఆదుకోలేరు అలాంటి రేవంత్ అన్న ఎల్లవేళలా మహిళా సంక్షేమం కోసం అండగా నిలుస్తున్నారు రూ. 92 కోట్ల వడ్డీలను ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా సంఘాలకు విడుదల చేసి పెద్దన్నగా నిలిచారు బీఆర్ఎస్ హయంలో మహిళలకు దక్కాల్సిన 3500 కోట్ల వడ్డీలను ఎగ్గొట్టారు పేరుకు 15 నోటిపికేషన్లు వేసి ప్రశ్నపత్రాలు లీక్ చేసింది బీజేపీకి కులం, మతం రాజకీయాలు తప్ప అభివృద్ధి పట్టదు అధికారం కోసం జనాలను రెచ్చగొట్టడమే వారి పని కాంగ్రెస్ ది త్యాగాల చరిత్ర మహాత్మా గాంధీ నుంచి..రాజీవ్ గాంధీ వరకు దేశం కోసం ప్రాణ త్యాగం చేసారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని దీవించాలి స్టేషన్ ఘణపూర్ అభివృద్ధి కి పాడుపడుతున్న కడియం శ్రీహరి ని ఆశీర్వదించాలని అన్నారు.

## కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మ దహనం

**బెల్లంపల్లి మార్చ్ 16**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ చౌక్ చౌరస్తాలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినందుకు నిరసనగా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ సాక్షిగా దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యకు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయండం జరిగింది,ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్,ఎస్సి సెల్ స్టేట్ కో కన్వీనర్ జమ్మికుంట విజయ్,మాజీ కౌన్సిలర్,రాములు నాయక్,యూత్ కాంగ్రెస్,మాజీ అధ్యక్షులు ఎలుక ఆకాష్,ఎస్సి సెల్ నాయకులు,దాసరి ప్రతాప్,దళితరత్న, కుంభాల రాజేష్,దుర్గం గోపాల్,బుర్ర గోపాల్,సాయి కిరణ్,గద్దల కుమార్,కాంపెల్లి సతీష్,మైనారిటీ నాయకులు,ఖదీర్ భాయ్,గౌస్,లతీఫ్,నాయకులు కుడికాల శంకర్,చుంచుల వెంకటేష్,ఉండ్రాల రవి,ఇప్ప కుమార్, ఉపేందర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101